



# "దాగిన నిజం"

రచన: శ్రీ బచ్చు వీర్రాజు

ఎందుకనో మూర్తి మరణం నాకు సహజ సిద్ధంగా కనిపించలేదు. నిజానికి మూర్తి చక్కటి సహృదయుడు, త్యాగశీలి కూడా.

లక్షలకధికారి అయినా మనిషిలో గర్వ అన్నది యిసుమంతైనా లేని నిరాడంబరజీవి. అతని తమ్ముడు నాగరాజు, అన్నగారి నైజానికి పూర్తి విరుద్ధం. అటు త్రాగుడుకూ, ఇటు వ్యభిచారానికీ బానిస కాబడ్డ అతనంటే ఆవూళ్లోని ప్రజలకే ఏవగింపుగా వుండేది,

ఎన్నిసార్లు మూర్తి, తమ్ముణ్ణి మందలించినా, అతను మాత్రం దారిన పడలేదు.

తను ఎంతగానో ప్రేమించిన సుజాత, అకాల మృత్యువు వాత పడిందని తెలుసుకొన్న మూర్తి తిరిగి పెళ్ళిమాట తలపెట్టక ఏకాకిగానే మిగిలి పోయాడు.

ఆస్తి అంతా మూర్తి స్వార్జితం కాబట్టి అన్నగారికి కాస్త భయపడుతోన్నట్లు నాగరాజు కనిపించినా లో, లోపల తన పనులు మాత్రం మానేవాడు కాదు.

* * *

భగ్నప్రేమ యొక్క బడబాగ్నిని చవిచూశాడు కాబట్టి, మూర్తి ఆ ఫక్కీలో ఎన్నో కథలను రచించి పత్రికలలో ఓ స్థానాన్ని ఆక్రమించాడు.

చిన్నప్పటి నుంచీ, నాకూ మూర్తికీ ప్రాణ స్నేహం కాబట్టి, అతని కర్మ కాండలు దగ్గరుండి జరిపించడానికి శెలవు పెట్టి రాకతప్ప లేదు.

మూర్తి మరణం అనుమానా స్పదంగా వుండటంవల్ల "పోస్టుమార్టమ్"కు ఉత్తర్వు చేయబడింది,

"పోస్టుమార్టమ్"లో, నిద్ర మాత్రలు ఎక్కువగా తీసుకోవడం వల్ల మరణం సంభవించిందని తేలింది.

నిద్రపట్టనప్పుడల్లా ఒక్కొక్కసారి మూర్తి నిద్రమాత్రలు వేసుకోవడం నాకు గుర్తువుంది. అయితే వరుసగా అన్ని మాత్రలు వేసుకొని "ఆత్మహత్య" చేసుకొనేటంతటి అవసరం, అవమానం, బాధ ఏమొచ్చి పడిందా? అని నాకు సందేహం కలిగింది.

దీనికితోడు మూర్తి ధరించిన షర్టు జేబులో ఓ వుత్తరం దొరికిందని, యినస్పెక్టర్ గిరిధర్ నాకు స్వయంగా దానిని తీసి చూపించాడు. అందులో యిలావుంది-

"నా జీవితం అడవిగాచిన వెన్నెలే అయినప్పుడు, లక్షలు వుండీ, వయస్సు వుండీ అనుభవించేటందుకు గీత లేనప్పుడు బ్రతికి నిష్ప్రయోజనం. ప్రేమించిన పడతి చేయినందుకో లేని అభాగ్యానికి మరణమే మార్గం. అందుకే నా యీ జీవితానికి చివరి గీతం పాడుతున్నాను. నన్ను నేనే అంతమొందించుకొంటున్నాను..."

యిట్లు,
మూర్తి.

ఆ ఉత్తరాన్ని పరిశీలించి చూశాను. అది నిజంగా మూర్తి దస్తూరీ అనే చెప్పాలి. దానిని యినస్పెక్టర్ కందించి మూర్తి యింటి కొచ్చాను.

§ § §

అన్నగారి మరణానికి, నాగరాజు ఎంతగానో విలపించడం చూసేసరికి నాకు ఆశ్చర్యం కలిగింది. మూర్తి మరణంతో నాగరాజు లక్షల కధికారి అయ్యాడు యిక అతని వ్యసనాలకు అడ్డూ, హద్దూ వుండవు.

♦ ♦ ♦

ఆరోజుకి మూర్తి గతించి అయిదవరోజు. అప్పుడు టైమ్ సాయంత్రం నాలుగవుతోంది.

ఏమీ తోచుబుపోక నెమ్మదిగా మూర్తి ప్రైవేట్ రూమ్‌లోకి ప్రవేశించాను. యింట్లో నాగరాజు లేడు. ఎక్కడికో వెళ్ళినట్లున్నాడు.

షెల్ఫ్‌లో చిందరవందరగా బుక్స్ పడి వున్నాయి దగ్గరకెళ్ళి పరీక్షగా ఒక్కొక్కటీ తీసి చూడటం మొదలు పెట్టాను.

ఆ బుక్సునిండా మూర్తి వ్రాసిన కధలూ, నవలలూ, కవితలూ దర్శన మిచ్చాయి.

ఆఖరి పుస్తకం యింకా పూర్తి చేయబడని ఓ కధపై నామనస్సు నిలిచింది. గబ, గబా ఆ కధని చదవడం మొదలు పెట్టాను.

అది ఓ భగ్న ప్రేమికుని కధ. మా మూర్తి కధలాగునే వుంది. అందులో హీరో పేరుకూడా మూర్తే, హీరోయిన్ పేరు సుజాత. ఒక్కసారి నాకళ్ళు చెమర్చాయి.

కధ చివరివరకూ చదువుతున్నాను. కధ పూర్తి గాకుండానే మధ్యలో ఒక్క పేజీ చింపబడివుంది.

ఆ పేజీవద్దకు వచ్చేసరికి, కథానాయకుడు నాయకి మరణాన్ని తట్టుకోలేక, పిచ్చివాడై తన జీవితాన్నే ముగించుకోవాలనే నిర్ణయానికి వస్తూవుంటాడు.

యింతలో అక్కడ ఒకపేజీ చింపబడి వుంటం, నన్ను సందిగ్ధావస్థలో పడేసింది.

మనస్సుకు ఏదో స్ఫురించ నట్లైంది. వెంటనే

నలువైపులూ, ప్రతివస్తువునూ గాలించి వెదికాను. నాకు కావలసిన వస్తువు "ప్లవర్ వేజ్" లోపల కనబడింది. గమ్మున దానిని తీసి చూశాను. అది మూర్తి డైరీ. చాలా చిన్న సైజులో వుంది.

గబ, గబా చివరిపేజీలు తిరగవేశాను. అందులో మూర్తి మందలింపులూ, నాగరాజు బెదిరింపులూ వాటి సారాంశం క్లుప్తంగా పొందుపరిచి వుంచబడింది. మూర్తి మరణానికి ముందురోజురాత్రి నాగరాజు స్వయంగా మూర్తికి పాలు తెచ్చినట్లు వ్రాయబడింది. "అసలుకథ యిదన్న మాట" అనుకొంటూ ఆ మూర్తి కథల పుస్తకాన్ని తీసుకొని, పోలీస్ స్టేషన్‌కు బయలుదేరాను ఆ డైరీతో సహా.

సమయానికి యిన్‌స్పెక్టర్ అక్కడే వుండటంతో నా మనస్సు ఊరట చెందినట్లైంది.

వెంటనే ఆ పుస్తకం అందించి, నాగరాజు ఈ హత్యను, వంచన బుద్ధితో ఆత్మహత్యగా ఎలారూపొందించాడో విడమర్చి చెబుతూ డైరీని కూడా అతని చేతికందించాను.

"అర్థమైంది" అంటూ యినస్పెక్టర్ చేతులు అందుకొంటుంటే, తృప్తి పడ్డ మనసుతో మూర్తికి నివాళులు అర్పిస్తూ బయటకు దారి తీసాను.

---

FORM IV (Rules 8)

## STATEMENT ABOUT OWNERSHIP OF "KATHANJALI" (Telugu)

As Prescribed in the Registration of Newspaper (Central rules) 1965

1. Place of publication - 10, Murugesa Mudali St., Madras-1.
2. Periodicity - Monthly
3. Printer's Name - G. Kulasekaram
   Nationality - Indian
   Address - 47 & 49, Badrian St., Madras-1.
4. Publisher's Name - A. N. Raghavachar
   Nationality - Indian
   Address - 10, Murugesa Mudali St., Madras-1.
5. Editor's Name - A. N. Raghavachar
   Nationality - Indian
   Address - 10, Murugesa Mudali St., Madras-1.
6. Name and address of individuals who own the Newspaper and partners of share-holders holding more than one percent of the total capital - A. N. RAGHAVACHAR (Sole Proprietor)

I, A. N. Raghavachar, hereby declare that the particulars given above are true to the best of my knowledge and belief.

A. N. RAGHAVACHAR.
Signature of publisher

Date: 1-4-80

Edited and Published by A. N. Raghavachar, No. 10, Murugesa Mudali Street, Madras-60001.
Printed by G. Kulasekaram at Giridhar Art Printers, 47 & 49, Badrian Street, Madras-600 001